# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం


**పంచాంగం - 24 సెప్టెంబర్ 2025 - బుధవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
ఆశ్వయుజ మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:08
సూర్యాస్తమయం - సా. 6:07
తిథి - తదియ ఉ. 7:060 వరకు
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - చిత్తా సా. 4:12 వరకు
తరువాత స్వాతి
యోగం - ఇంద్ర రా. 8:54 వరకు
కరణం - తైతుల సా. 5:58 వరకు, తైతుల సా. 5:58 వరకు
వర్జ్యం - రా. 10:32 నుండి రా. 12:19 వరకు
దుర్ముహూర్తం - ఉ. 11:44 నుండి మ. 12:32 వరకు
రాహుకాలం - మ. 12:08 నుండి మ. 1:37 వరకు
యమగండం - ఉ. 7:38 నుండి ఉ. 9:08 వరకు
గుళికాకాలం - ఉ. 10:38 నుండి మ. 12:08 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:32 నుండి తె. 5:20 వరకు
అమృత ఘడియలు - ఉ. 9:10 నుండి ఉ. 10:56 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు


సంపుటి: 3 సంచిక: 04 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, సెప్టెంబర్ 24 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


### అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల

# ప్రదానోత్సవం

**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మోహన్‌లాల్**

**ఉత్తమ నటులుగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మస్సే, ఉత్తమ నటిగా**

**రాణి ముఖర్జీలకు అవార్డుల ప్రదానం**




### ఆదివాసీలు ఈ దేశానికి

# మూలవాసులు



**కేంద్రం నిధులు కేటాయించాలి**

**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు**

**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ**

**ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం : మేడారం పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**అభివృద్ధి పనులపై సమీక్ష**

**ములుగు,సెప్టెంబర్ 23:** మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటానికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమ న్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తా మనీ, మహా జాతర నాటికి


మిగతా2లో...


### కెసిఆర్ కుటుంబ జల్సాలకు

# రాష్ట్రం తాకట్టు

- **లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు**
- **మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం,సెప్టెంబర్23:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న


మిగతా2లో...




# మేమంతా గిరిజనేతరులమే...

**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం


మిగతా2లో...


### ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను

# ఆశ్రయిస్తాం

**కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం**

**ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి**




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని,


మిగతా2లో...



# పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

**హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర


మిగతా2లో...

### తిరుమల బ్రహ్మోత్సవాలకు

# శ్రీకారం

**శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం**

**తిరుమల, సెప్టెంబర్ 23:** తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు.


మిగతా2లో...


# ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు




# కెటిఆర్‌కు అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ


మిగతా2లో...




TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్‌లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్ఛాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి



పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు. సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గడ్డ నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరను పునరుద్ధరించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, బాలునాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

## • కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 23:నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన



ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

## • విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం




హైదరాబాద్, సెప్టెంబర్ 23: తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

/హైదరాబాద్, సెప్టెంబర్ 23:అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఆమె ఆటలో చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ

## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్ర మం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు, మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందజేశారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అలాగే ఉత్తమ నటుడి అవార్డును షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12th ఫెయిల్), ఉత్తమ నటి అవార్డును రాణి ముఖర్జీలకు (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ "దాదా ఫాల్కే పురస్కారాన్ని నేను అందుకుంటానని నేను కలలో కూడా ఊహించలేదు. ఇదంతా మ్యాజిక్‌లా అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ పురస్కారం నా ఒక్కడికే కాదు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందుతుంది"అని అన్నారు. ఈ వేడుకలో టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి' ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి పురస్కారాలు స్వీకరించారు. సాయి రాజేష్ (ఉత్తమ స్క్రీన్ ప్లే - బేబీ సినిమా), పివిఎస్ రోహిత్ (ఉత్తమ నేపథ్య గాయకుడు - బేబీ సినిమా), ప్రశాంత్ వర్మ (బెస్ట్ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ - హనుమాన్ సినిమా), హర్షవర్ధన్ రామేశ్వర్ (ఉత్తమ నేపథ్య సంగీతం - యానిమల్ మూవీ), సుకృతి వేణి(ఉత్తమ బాల నటి - గాంధీ తాత చెట్టు) అవార్డులు అందుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన బలగం సినిమాలోని 'ఊరు పల్లెటూరు' అనే పాటకు ఉత్త మ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ జాతీయ అవార్డు అందుకున్నారు. హనుమాన్ సినిమాకు గాను బెస్ట్ యాక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీ జాతీయ పురస్కారాలు స్వీకరిం చారు. వివిధ విభాగాలలో విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను అందజేశారు.

## మేమంతా గిరిజనేతరులమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారు ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలోని పలు ప్రాంతాలను విద్యుద్దీపాల అలంకరణలతో కళ్లుమిరిమిట్లు-గొలిపేలా తీర్చిదిద్దారు. పూల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలను నేరుగా తిలకించేందుకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు.

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్ర మంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించి నందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వా మ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి

TO DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ

# హాస్పిటల్స్ , రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డి ఆర్ ఏ )కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,పి సి పి ఎన్ డి టి యాక్ట్ ల నియమ నిబంధనలు పాటించే వాటికి మాత్రమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు.దరఖాస్తు చేసుకున్న వారం లోపల తాత్కాలిక అనుమతి ఇచ్చి తదుపరి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి హాస్పటల్లో, రోగ నిర్ధారణ కేంద్రాలలో అన్ని నియమ నిబంధనలు పాటిస్తే శాశ్వతంగా అనుమతి ఇవ్వాలని సూచించారు ఏమైనా నిబంధనలు పాటించకపోతే నోటీసులు జారీ చేసి కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని మరోసారి దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఇవ్వాలని తెలిపారు.

డాక్టర్స్ హాస్పిటల్ లో కన్సల్టెంట్ గా పనిచేస్తున్నారా? సొంత యజమానిగా ఉన్నారా?అనుమతి తీసుకున్న డాక్టర్లు మాత్రమే పని చేస్తున్నారా లేదా వారి స్థానం లో ఎవరైనా పని చేస్తున్నారా? డాక్టర్ ఒక హాస్పిటల్ లో పని చేస్తున్నారా లేక ఇంకా ఎక్కడైనా పని చేస్తున్నారా? అలాగే వారి యొక్క సమయపాలన తెలియజేయాలని తెలిపారు.రోగ నిర్ధారణ కేంద్రాలలో అర్హత ఉన్న వారికి మాత్రమే అనుమతి ఇవ్వాలని అలాగే రిపోర్టులపై కచ్చితంగా డాక్టర్ సంతకం చేయాలని, స్కానింగ్ సెంటర్లలో నిపుణులైన రేడియాలజిస్టుల ఉండాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎక్కడైనా అర్హత లేని వారు వైద్యం చేసిన లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎంహెచ్వో పి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు జి చంద్రశేఖర్, నాజియా, కోటిరత్నం, డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహారి,మీడియా అధికారి సంజీవరెడ్డి తదితరులు హాజరైనారు.




# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, రోగులకు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు రక్షణ కల్పిస్తున్నాము జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల భద్రత తనిఖీల్లో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భద్రతను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని ఎలాంటి మెడికో లీగల్ కేసులు నమోదు అయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు ఉచితమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కానీ వైద్యాధికారులపై ఆసుపత్రి నిర్మాణాలపై, వైద్య పరికరాలపై ఎలాంటి దాడులకు పూనుకోవద్దని పరికరాలను ద్వంసం చేయవద్దు అని అన్నారు, ఇలాంటి చర్యలు చట్టపరంగా నేరం అని హెచ్చరించారు. వైద్య సహాయం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఆసుపత్రి నందు పనిచేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారుల వద్ద పరిష్కరించుకోవాలని ఇలాంటి విభేదాలకు, వివాదాలకు వెళ్ళవద్దని కోరారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో గల పోలీస్ అవుట్ పోస్టును పరిశీలించారు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఎలాంటి కేసులు నమోదైన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని రికార్డ్ నందు ప్రతి విషయాన్ని నమోదు చేయాలని సూచించారు, అంబులెన్స్ లకు, ప్రజల వాహనాలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేయించాలని సూచించారు. మెడిపో లీగల్ కేసు నమోదు అయితే వెంటనే పోలీసు వారికి సమాచారం వచ్చేలా వైద్యాధికారులతో సమన్వయంగా పనిచేయాలని దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రణాళిక తయారు చేయాలని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ కు సూచించారు. కార్యక్రమం ముందు ఎస్పి గారి వెంట స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్ సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య స్పెషల్ బ్రాంచ్ వైద్యాధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డా.వినయానంద్ డా.లక్ష్మణ్, డా.మనీషా మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు





# ఏ ముఖం పెట్టుకుని మేడారం పోయావ్




**హైదరాబాద్ :** మేడారం సమ్మక్క – సారక్కల మీద ప్రమాణం చేసి ప్రతీ రైతుకి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రివి నువ్వే రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ నాయకుడు వై సతీశ్ రెడ్డి మండిపడ్డారు. మాట తప్పిన నువ్వు ఏం ముఖం పెట్టుకొని మేడారం పోయావ్ అని సీఎంను ఆయన నిలదీశారు. తెలంగాణ భవన్‌లో సతీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రామప్ప శివుడి సాక్షిగా, వెయ్యి స్తంభాల గుడి సాక్షిగా రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఆగస్టు 15 లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి మాట తప్పారు. మళ్లీ ఏ మొహం పెట్టుకుని రేవంత్ రెడ్డి మేడారం వెళ్లారు అని నిలదీశారు. ములుగు నియోజకవర్గంలో నాలుగు గ్రామాల్లో సర్వే చేస్తే మంత్రి సీతక్క గ్రామం పక్కన గ్రామాల్లో సైతం రుణమాఫీ కాలేదు అని పేర్కొన్నారు.గ్రామాల్లో 50 శాతం రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి మేడారం గద్దెల వద్ద పొర్లుదండాలు పెట్టి క్షమించమని కోరాలి. పొర్లు దండాలు రేవంత్ రెడ్డి పెట్టాలి. మేడారం గద్దెలను ఆధునీకరించడం కాదు మేడారంలో రైతులకు రుణమాఫీ అయిందా..? కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. మేడారం తల్లుల ఆగ్రహానికి అప్పట్లో చెట్లు కూలిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ వచ్చారు. మేడారం తల్లుల ఆగ్రహం ఈ సారి ఎట్లా ఉంటుందో అని ములుగు ప్రజలు చర్చించుకుంటున్నారు వై సతీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆయన్ను చూస్తే మాకే భయమేస్తోంది




**రాజన్న సిరిసిల్ల జిల్లా :** కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్‌కు డ్రెస్సింగ్ సెన్స్ సరిగ్గా లేదని.. ఆయన్ను చూస్తే తమకే భయంగా ఉందని వ్యాఖ్యానించింది. ఇక ఆయన ప్రజలకు ఎలా సేవ చేస్తారని మండిపడింది. సందీప్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ హోం సెక్రటరీకి ఆదేశాలు జారీ చేసింది. మిడ్ మానేరు నిర్వాసితురాలు వనబట్ల కవితకు నష్ట పరిహారం చెల్లించాలని గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ నష్టపరిహారం చెల్లించకపోవడంతో పాటు ఆర్డీవో, ఎమ్మార్వోలకు చెప్పి కవితపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై న్యాయం కోసం కవిత తాజాగా హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై గతంలో న్యాయస్థానానికి హాజరైనప్పుడు సందీప్ కుమార్ ఝా డ్రెస్సింగ్‌పై.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టు ప్రొసిడింగ్స్ తెలియదా.. కోర్టుకు వచ్చే పద్ధతి ఇదేనా అంటూ కలెక్టర్‌పై మండిపడింది. ఇదే విషయంలో మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్‌పై చర్యలు ఆదేశించింది. అలాగే బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని గతంలో ఇచ్చిన తీర్పును యథావిధిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎస్‌ను ఆదేశించింది.ఇప్పటికే సందీప్‌కుమార్ ఝాకు హైకోర్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తంగళ్లపల్లి మండలం చీర్లవంచకు చెందిన వేపుల ఎల్లయ్యకు భూసేకరణ పరిహారం చెల్లించాలన్న హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిం ది. తామిచ్చిన ఉత్తర్వులను ఎందుకు అమ లు చేయలేదని నిలదీసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోగా వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వకపోవడంపై మండిపడింది. కోర్టు అంటే లెక లేదా అని నిప్పులు చెరిగింది. హైకోర్టు ఆదేశాలను అ మలు చేయని కలెక్టర్‌తోపాటు భూసేకరణ అధికారికి బెయిలబుల్ వారంట్ జారీచేసింది. అక్టోబర్ 8న జరిగే విచారణ సమయంలో కలెక్టర్‌ను తమ ముందు హాజరుపర్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీ కి ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తర్వులను ఐఏఎస్ స్థాయి అధికారి అమలు చేయలేదంటే ఏమనుకోవాలని వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే ప్రజాపాలన దినోత్సవాల ప్రొటోకాల్ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కలెక్టర్‌పై సీరియస్‌గా ఉన్న సంగతి తెలిసిందే.

# భూభారతి పేరుతో నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు




**ఖమ్మం:** ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా.. వివిధ రకాల మోసాలు, నేరాలకు పాల్పడుతున్నారు. వారి స్వలాభం కోసం లేనోడి పొట్టను కొడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పిస్తామని ఓ ముఠా రైతుల నుంచి డబ్బులు దండుకుంది. రైతుల ఫిర్యాదు మేరకు ముఠా గుట్టురట్టు చేసి ముఠా సభ్యు లను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. భూ భారతిలో పట్టాదారు పాస్ పుస్తకా లు ఇప్పిస్తామంటూ ఓ ముఠా రైతులను మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు ఇచ్చి పట్టాదారు పుస్తకం కోసం వెళ్లగా.. నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఇచ్చేవారని పేర్కొ న్నారు. బయ్యారంలో కలర్ జిరాక్స్ మిషిన్లను పాల్వంచలో ప్రింటింగ్ మిషన్లను ఏర్పాటు చేసు కుని నకిలీ పాస్ పుస్తకాలతో దందా చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు.కొందరు రైతులకు పాస్ పుస్త కం ఇవ్వడం ఆలస్యం కావడంతో.. అనుమానం వచ్చిన రైతులు కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ మేరకు తనిఖీలు చేపట్టి ముఠాలోని ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఖమ్మం జిల్లాతో పాటు ఆరు జిల్లాలలో ఈ ముఠా మోసాలు చేసినట్లు గుర్తిం చామ న్నారు. ఈ నకిలీ పాస్ పుస్తకాల దందాపై లోతుగా విచారణ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# కేసీఆర్ పోరాటం వల్లే సమ్మక్క - సారలమ్మ బ్యారేజీ సాధ్యమైంది




**హైదరాబాద్ :** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కేసీఆర్ పోరాటం వల్లే సమ్మక్క – సారలమ్మ బ్యారేజీ సాధ్యమైందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఈ బ్యారేజీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుమతులు సాధించినట్టు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.ఛత్తీస్‌గఢ్‌తో యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. సమ్మక్క బ్యారేజ్‌కు కొత్తగా అనుమతులు సాధించినట్టు డబ్బా కొట్టుకుంటున్నారు. 2001లో కేసీఆర్ చేపట్టిన తెలంగాణ ఉద్యమానికి చంద్రబాబు భయపడి దేవాదుల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారు. రూ. 811 కోట్ల వ్యయంతో అప్పట్లో దేవాదులకు జీవో వచ్చారు. 2009లో గానీ ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదు. రూ. 15 వేల కోట్ల నుంచి రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఆ ప్రాజెక్టు నుంచి సరిగా నీళ్లు తొడలేక పోయారు. ఇన్ టెక్ వెల్ కూడా సరిగా ఏర్పాటు చేయలేదు. 170 రోజులు నీళ్లు తోడాల్సిఉండగా 110 రోజులు కూడా దేవాదులతో నీళ్లు రాలేదు. 37 టీఎంసీల నీళ్లు కూడా కాంగ్రెస్ హయాంలో తోడలేదు. ఫుట్ వాల్ కూడా సరిగా పెట్టకుండా దేవాదుల డిజైన్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించకుండా కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టును సరిదిద్దారు అని వినోద్ కుమార్ గుర్తు చేశారు.దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించారు. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలతో సీడబ్ల్యూసీ అనుమతులు ఇవ్వలేదు. 2023 ఎన్నికల సందర్భంగా ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కేసీఆర్‌కు అనుమతులు దక్కకుండా చేశారు. అపుడు ఛత్తీస్‌గఢ్ సంతకం చేసిన ఒప్పంద పత్రాన్ని ఉత్తమ్ తీసుకొచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారు. దేవాదుల నుంచి నీళ్లు తెచ్చి నిల్వ చేసుకునేందుకు పది రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కేసీఆర్‌దే. పెండింగ్ రిజర్వాయర్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని రేవంత్ రెడ్డి అంటున్నారు. 152 మీటర్లకు తక్కువగా బ్యారేజ్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోకూడదని డిమాండ్ చేస్తున్నాం. దేవాదుల పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రాజెక్టు పూర్తి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలి. వర్షాకాలం అక్టోబర్‌లో ముగుస్తుంది. మేడిగడ్డకు మరమ్మత్తులు మొదలు పెట్టి అందుబాటులోకి తేవాలి. ఈ సీజన్‌లో లక్షలాది క్యూసెక్కుల నీళ్లు పారినా మేడిగడ్డ పిల్లర్లు ఒక్క మిల్లి మీటర్ కూడా చెక్కు చెదరలేదు. కేసీఆర్ మీద దుష్ప్రచారం చేయడం మానేసి ప్రాజెక్టుల పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తోంది



**నిజామాబాద్ , సెప్టెంబరు23 :** కామారెడ్డిలో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వంచిల్లర వేషాలు వేస్తోందని విమర్శించారు ఎంపీ ధర్మపూరి అర్వింద్.(మంగళవారం) నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపూరి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు.కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపూరి అర్వింద్ సవాల్ విసిరారు.

# సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం



**గోదావరిఖని :** సింగరేణి బొగ్గు పరిశ్రమ లాభాలు, లాభాల్లో వాటా ప్రకటనకు సంబంధించి సింగరేణి గుర్తింపు సంఘానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మండిపడింది. వాటాను ప్రకటించిన విధానంపై ప్రభుత్వ నిర్ణయాన్నివ్యతిరేకిస్తున్నట్లు గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ లాభాలు వాటాను ప్రకటించే ముందు గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలతో చర్చించిన తర్వాతనే ప్రకటన జరగడం అనేది గతం నుండి వస్తున్న ఆనవాయితీ అన్నారు. అయితే ఆ విధానానికి పూర్తిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం స్వస్తి పలకడాన్ని తప్పుపట్టారు.పెరిగిపోతున్న రాజకీయ జోక్యంసింగరేణిలో రోజురోజుకు రాజకీయ జోక్యం పెరిగిపోతుందని, రాజకీయ జోక్యంలో గతంలోని కేసీఆర్ ప్రభుత్వంకిటికీలు తీస్తే, రేవంత్ రెడ్డి సర్కార్ ఏకంగా తలుపులు తీస్తుందని సీతారామయ్య ఆరోపించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రస్తుతం సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరి పోయిందన్నారు. నికర లాభాలపై సరైన విధంగా వాటా చెల్లింపులు జరిగి ఉంటే కార్మికులకు మరింత న్యాయం జరిగి ఉండేది అన్నారు. లాభాల్లో వాటా సంబంధించి 35% చెల్లింపులు జరగాల్సి ఉండేదని అన్నారు. అదేవిధంగా వాటా చెల్లింపుల్లో కాంట్రాక్ట్ కార్మికులకు విలువ జారీ చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు అని కార్మికులకు న్యాయం జరిగే విషయంలో సింగరేణి కార్లుస్ వర్కర్స్ యూనియన్ ఎప్పుడు కూడా ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నేతలు మడ్డి ఎలాగౌడ్, వైవి రావు, రాజరత్నం, రవీందర్, గౌతమ్, గోవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ అభివృద్ధికి కాంగ్రెస్ చేసిందేంటో చెప్పాలి



**గట్టుప్పల్, సెప్టెంబర్ 23 :** గట్టుప్పల్ మండల అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు చాటుమాటు మాటలు, తెలిసి తెలియని, సోయి లేని మాటలు మాట్లాడొద్దని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలిసి తెలియని సోయిలేనోళ్లు చర్చకు రమ్మంటే నవ్వొస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో మంజూరైన పనులే తప్పా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. దానికి తోడు మంజూరైన పనులను రద్దుచేసి మండల అభివృద్ధిని వెనుకకు నెట్టారన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ కు రూ.1 కోటి టెండర్ అయింది.

# ప్రధాని ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణంపై అసెంబ్లీలో చర్చ



**అమరావతి, సెప్టెంబర్ 23:** ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో ఇళ్ల నిర్మాణంపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ఏమైందో చెప్పాలని ఎమ్మెల్యే బత్తుల అన్నారు. సెంటు భూమి కోసం కేటాయించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేయాలని మంత్రికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. ఎమ్మెల్యేల ప్రశ్నలకు మంత్రి పార్థసారథి సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారుఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా బిల్లులు ఆపివేసిందన్నారు. రూ.900 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు. ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి యూనిట్ ధర పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. వైసీపీ కేటాయించిన ఇళ్లను ఆపకుండా నిర్మాణం పూర్తికి తోడ్పాటు ఇస్తున్నామని సభలో తెలియజేశారు మంత్రి. జగనన్న కాలనీల ఇళ్ల కోసం భూముల సేకరణ విషయంలో అక్రమాలు జరిగాయని మంత్రి పార్థసారధి ఆరోపించారు.

# ఎమ్మెల్సీ నాగబాబు ప్రశ్నకు వైసీపీ వాకౌట్




**అమరావతి:** 2019-24 మధ్య కాలంలో తప్పుడు క్రిమినల్ కేసుల పరిష్కారంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ కొనిదెల నాగబాబు అడిగిన ప్రశ్నకు హెూం మంత్రి వంగలపూడి అనిత సమాధానం ఇచ్చారు. ఈ మేరకు వంగలపూడి అనిత ఇచ్చిన సమాధానాన్ని నిరసిస్తూ మండలి నుంచి వైసీపీ వాకౌట్ చేసింది. గత ప్రభుత్వం చాలా మందిపై అక్రమ కేసులు పెట్టిందని అనిత ఆరోపించారు. అమరావతి రైతులు రాజధాని కోరుకుంటే వందలాది మందిపై కేసులు పెట్టారని మండిపడ్డారు.నాపై కూడా కేసులు పెట్టారు..గత ప్రభుత్వం తనపైన కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడితే కడప కోర్టుకు హాజరయ్యానని అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, అంగన్ వాడీలు, ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తే కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులపై 3116 అక్రమ కేసులు పెట్టారని పేర్కొన్నారు. చాలా మంది విద్యార్థులపై రాజకీయ కక్ష సాధింపు కోసం కేసులు పెడితే వారికి ఉద్యోగాలు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కేసులను పరిష్కరిస్తున్నాం..కేసుల పరిష్కారం కోసం పోలీసు, లా డిపార్టుమెంట్ సమన్వయంతో పనిచేస్తున్నాయని హెూం మంత్రి అనిత చెప్పారు. చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రికార్డులు, లా ప్రకారం కేసులు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ టీచర్లు చేసిన ఆందోళనలో.. నమోదైనా కేసులలో ఇప్పటి వరకు 80 శాతం కేసులను ఎత్తివేశామని తెలిపారు. మిగిలిన కేసులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అనిత స్పష్టం చేశారు.వైసీపీ వాకౌట్..హెూం మంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఖండించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలలైనా తప్పుడు కేసులు ఎందు కు పరిష్కరించలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజా హితం కాకుం డా రాజకీయ కోణంలో హెూం మంత్రి సమాధానం చెబుతున్నా రని ఆరోపించారు. హెూం మంత్రి అనిత చెప్పిన సమాధానానికి నిరసనగా వైసీపీ వాకౌట్ చేస్తున్నట్లు బొత్స ప్రకటించారు.

# క్యాచ్ హిమ్ పోలీసులకు కీలక ఆదేశాలు



**అమరావతి:** పోలీస్ కస్టడీ నుంచి మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ తప్పించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులకు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముద్దాయి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. రిమాండ్ ముద్దా యి తప్పించుకోవడానికి కారణం అయిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్లు పేర్కొ న్నారు.బత్తుల ప్రభాకర్‌ను పట్టుకోవడానికి ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కుంబా కోటేశ్వర రావు నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రాజశేఖర బాబు తెలిపారు. ముద్దాయి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు చుట్టుపక్కల జిల్లాలు అయిన కృష్ణా, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ముద్దాయిని పట్టుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. విజయవాడ కోర్టు నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తుండగా దుద్దుకూరు దగ్గర బత్తుల ప్రభాకర్ పరారయ్యాడు. దుద్దుకూరు దాబా దగ్గర భోజనం కోసం ఆగిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి ప్రభాకర్ తప్పించుకున్నాడు.

# గత వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేసింది




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలపై ప్రశ్నోత్తరాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానం ఇచ్చారు. మార్కాపురం పట్టణంలో 640 పడకల ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. గిద్దలూరు, కనిగిరి, కోవూరు నియోజకవర్గ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది నియామకం చేస్తామని పేర్కొన్నారు. మార్కాపురంలో ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణం కోసం గత వైసీపీ హయాంలో రూ. 47 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. వైద్య కళాశాలను పీపీపీ విధానంలో నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. కనిగిరి ఆసుపత్రిని ఆదునీకంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ నూతన సంస్కరణలతో ప్రజల ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా పెరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అమలు చేయబోతున్న ఉచిత యూనివర్సల్ హెల్త్ పాలసీ వల్ల కూటమి ప్రభుత్వానికి ఏడాదికి సగటున రూ.750 కోట్ల వరకు ఆదా అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల శ్లాబులను తగ్గించాలనే నిర్ణయం సరైనదని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఊరట కలిగిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# దేవీ నవరాత్రులు డ్రెస్ కోడ్‌తో కూటమి మహిళా నేతలు



**అమరావతి, సెప్టెంబర్ 23:** అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీ కి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. నేటి ఉదయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.

# రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి వర్షాకాలం తర్వాతే



అమరావతి, సెప్టెంబర్ 23: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా వంతెనల గురించి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రశ్నించారు. రోడ్లు - వంతెనలకు సంబంధించి సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, బోడే ప్రసాద్, బండారు సత్యనందరావు, పులపర్తి రామాంజనేయులు, కామినేని శ్రీనివాస్‌లు లేవనెత్తి సమస్యలపై రాష్ట్ర రోడ్లు , భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో వంతెనలు, రోడ్లపై ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్న అంశం వాస్తవమే అని చెప్పుకొచ్చారు. గతంలో టీడీపీ హయాంలో వేసిన రోడ్లు తప్ప కొత్తగా వైసీపీ హయాంలో ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయలేదని విమర్శించారు.వైసీపీ అనుభవరాహిత్యంతో గత 5 ఏళ్లుగా వంతెనలు, రోడ్లు మెయింటెనెన్స్ చేయకపోవడంతో నేడు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ. 1080 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని వెల్లడించారు. ఎన్డీబీ కింద గత ప్రభుత్వంలో వారు తీసుకున్న రుణాలు రూ. 1980 కోట్లు కట్టలేకపోయారని సభలో తెలిపారు. దీంతో ప్రతీ ఏడాది వేయాల్సిన దాదాపు 2500 కి.మీ రహదారులను అభివృద్ధి చేసే అవకాశం కోల్పోయామన్నారు.సీఎం సూచన మేరకు పాట్ హెూల్స్ పూర్తి చేయడం మాత్రమే కాకుండా, సింగిల్ లేయర్ల రహదారుల అభివృద్ధి చేస్తున్నామన్నారు. వర్షా కాలం పూర్తైన తర్వాత మిగిలిన రహదారులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 352 వంతెనలు పునర్ నిర్మాణం కోసం దాదాపు రూ.1430 కోట్లు అవసరమని చెప్పుకొచ్చారు. 16వ ఆర్థిక సంఘం నిధులతో ఆయా వంతెనలను పునర్ నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే రహదారుల అభివృద్ధికి, ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి బీసీ జానార్ధన్ రెడ్డి సభలో వెల్లడించారు.

# నగరానికి ఉప రాష్ట్రపతి ఉన్నతాధికారులతో ఎంపీ సమీక్ష



**విజయవాడ, సెప్టెంబర్ 23:** దసరా నవరాత్రుల వేళ.. బెజవాడ వేదికగా ప్రారంభమైన విజయవాడ ఉత్సవ్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని స్థానిక ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. బుధవారం ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో మంగళవారం విజయవాడలో ఉన్నతాధికారులతో ఎంపీ కేశినేని చిన్ని సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని విలేకర్లతో మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సీపీ రాధాకృష్ణన్ విజయవాడలో పర్యటించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సైతం అధిక సంఖ్యలో పాల్గొనున్నారని చెప్పారు. అంటే మంగళవారం ఈ ఉత్సవ్‌కు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారని పేర్కొన్నారు.అయితే ఈ విజయవాడ ఉత్సవ్‌కు రోజుకొక ప్రముఖులు హాజరవుతారని వివరించారు. అందులో భాగంగా సెప్టెంబర్ 28వ తేదీన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆ మరునాడు అంటే సెప్టెంబర్ 29వ తేదీన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు హాజరువుతారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వైభవాన్ని తెలిపే విధంగా డ్రోన్ షో ఉంటుందని వివరించారు. కూటమి నేతలు అందరూ కలిసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.దసరా వేళ.. ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారి నవరాత్రులు సోమవారం ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో బెజవాడ వేదికగా విజయవాడ ఉత్సవ్‌ను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా ప్రారంభించింది. అందు కోసం రోజుకొక ప్రముఖులు ఈ ఉత్సవాలకు హాజరుకానున్నారు. ఆ క్రమంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. బుధవారం ఈ ఉత్సవ్‌లో పాల్గొనున్నారు.ఉప రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఎంపీ కేశినేని చిన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. అలాగే ఈ విజయవాడ ఉత్సవ్‌ను దేశవ్యాప్తంగా చర్చించుకునే విధంగా ప్రభుత్వం భారీ ఎత్తున నిర్వహిస్తోంది. మరోవైపు.. ఈ ఉత్సవాలకు హాజరుకావాలంటూ భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను ఇటీవల ఢిల్లీలో కలిసి ఎంపీ కేశినేని చిన్ని ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సభలో చర్చ ఆమోదం




**అమరావతి, సెప్టెంబర్ 23:** ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. మంగళవారం సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ప్రవేశపెట్టగా దీనిపై ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాబట్టే రాష్ట్ర మంతటా ఎస్సీలు ఆనందంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కర్ణాటక నుంచి గ్రూప్ ఆఫ్ టీమ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేశారని చెప్పారు. వర్గీకరణ దేశ వ్యాప్తంగా మొదటి సారి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు పరిచిన ఘనత చంద్రబాబు ది అని ఎమ్మెల్యే కొనియాడారు.మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరవాత డీఎస్సీలో ఎస్సీలోని అన్ని కులాలకు ఉద్యోగాలు రావటం సంతోకరమని హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ వర్గీకరణ అసంభవమని అన్నారని మడకశిర ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఆ ఘనత సీఎందే: పత్తిపాడు ఎమ్మెల్యే36 లక్షల ఐసీఎల్ నిర్మించి మాన్యువల్ స్కావేంజర్ అన్న దానికి అర్థం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ది అని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు కొనియాడారు. 12 కులాలు గ్రూప్ 1, 18 కులాలు గ్రూప్2, 26 కులాలు గ్రూప్ 3లో చేర్చి 200 పాయింట్‌లతో ఇంటర్నల్ రోస్టర్ సిస్టమ్ ఏర్పాటు చేసినా రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. 17 వేల ఉద్యోగాల మొదటి సారిగా ఇంట్లర్నల్ రిజర్వేషన్ రోస్టర్ సిస్టాన్ని అమలు పరిచి దళితులలో ఓ విశ్వాసాన్ని నింపిన చరిత్ర నారా లోకేష్ ది అని చెప్పుకొచచ్చారు. చర్చ తర్వాత ఎస్సీ వర్గీకరణ బిల్లును సభ ఆమోదం తెలిపింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సవరణ బిల్లును మంత్రి నాదెండ్ల మనోహర్ సభలో ప్రవేశపెట్టగా.. బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం



**అమరావతి, సెప్టెంబర్ 23:** మహిళలను గౌరవించడమే తమకు నేర్పారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. నిండు సభలో తన తల్లిని అవమానించినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ఏపీ శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతుకుముందు వరుదు కళ్యాణిని ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు సరికాదని బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలంటూ బొత్స డిమాండ్ చేశారు. అయితే తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదంటూ మంత్రి నారా లోకేష్ క్లారిటీ ఇచ్చారు.తాను మాట్లాడినప్పుడు సభలో బొత్స సత్యనారాయణ లేరని మంత్రి లోకేష్ గుర్తు చేశార. మహిళల గురించి మీరు కూడా మాట్లాడతారా? అంటూ బొత్సపై నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను తిడితే ఆనందపడే వ్యక్తులం తాము కాదంటూ వైసీపీ సభ్యులకు మంత్రి లోకేష్ చురకలంటించారు. ఆ క్రమంలో వైసీపీ సభ్యులకు నారా లోకేష్ సమాధానం ఇస్తూపై విధంగా స్పందించారు. ఒక తల్లి పడే ఆవేదన, బాధ తనకు తెలుసునని చెప్పారు. తల్లిని అవమానిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు.తన తల్లిని అవమానించిన వారు ఈ రోజు మహిళల గౌరవం గురించి మాట్లాడుతున్నారంటూ లోకేష్ వ్యంగ్యంగా అన్నారు. ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలను దారుణంగా అవమానిస్తున్నారంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష, అధికార నేతల మధ్య తీవ్ర చర్చ నడిచింది. విశాఖలో ఉర్సా కంపెనీకి ఎకరా భూమి 1 రూపాయికి ఇవ్వడమేంటని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దీనికి స్పందించిన మంత్రి లోకేష్.. బొత్స వ్యాఖ్యలను ఖండించారు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి ఇస్తానని తాను ఎక్కడా చెప్పలేదన్నారు మంత్రి లోకేష్. జగన్ చెప్పిన మాటలనే బొత్స సత్యనారాయణ ఇక్కడ చెబుతున్నారని విమర్శించారు. రూపాయికి ఇస్తున్నట్లు తాను చెప్పినట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధం అని శాసనమండలి వేదికగా మంత్రి లోకేష్ సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ కంపెనీలకు మాత్రమే ఎకరా రూపాయికి భూమిలిచ్చామని మంత్రి వివరించారు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మహిళల గురించి మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. తమ మహిళలపై కేసులు పెట్టారని.. అప్పుడు మీరేం చేశారంటూ వైసీపీ నేతలను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగదంటూ మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. ప్రైవేటీకరణ జరగదని సభలోనే స్పష్టంగా చెప్పామని వైసీపీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తరఫున స్పష్టంగా చెప్పినా మీకు అర్థం కావట్లేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం




ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు



## వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే
## కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులు



## • గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ • భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్23:** శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవన వాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది.




# రౌఫ్ ఓవరాక్షన్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్

పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఓవరాక్షన్‌కు టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా హరీస్ రౌఫ్ అతిగా ప్రవర్తించాడు. భారత ఆటగాళ్లతో పాటు అభిమానులను తన చర్యలతో కవ్వించాడు. అభిషేక్ శర్మతో గొడవకు దిగాడు.అయితే బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ అతను చేసిన సంజ్ఞలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భారత్‌కు చెందిన 6 రఫేల్ జెట్ ఫ్లైట్స్‌ను కూల్చామని, యుద్ధంలో తమదే విజయమని పేర్కొంటూ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతకు ముందు విమానాన్ని కూల్చేసినట్లు సైగలు చేశాడు. హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ పాకిస్థాన్ మాత్రం అతని అండగా నిలుస్తుంది. ఆ దేశానికి చెందిన మహిళా క్రికెటర్లు, ఫుట్ బాల్ ప్లేయర్లు హరీస్ రౌఫ్‌కు అండగా 6-0 సంజ్ఞలు చేస్తున్నారు.అతని సతీమణి సైతం హరీస్ రౌఫ్‌ను వెనకేసుకొచ్చింది. మ్యాచ్ ఓడినా.. యుద్ధం మాత్రం తామే గెలిచామని క్యాప్షన్‌గా పేర్కొంది. అయితే ఈ మ్యాచ్ రోజే హరీస్ రౌఫ్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయమో లేక మ్యాచ్ తర్వాతో తెలియదు కానీ.. హరీస్ రౌఫ్ సైగలను మడిచి పెట్టుకోవాలని సంజ్ఞలు చేశాడు. ఈ వీడియోతో పాటు హరీస్ రౌఫ్ సంజ్ఞలను ఎడిట్ చేసి కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. కౌంటర్ అదిరిపోయిందని కామెంట్ చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ ప్రయోగించిన 6 రఫేల్ జెట్లను కూల్చామని పాకిస్థాన్ అబద్ధపు ప్రకటన చేసింది. ఇప్పటి వరకు ఈ 6 జెట్ ఫ్లైట్స్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టలేదు. కానీ ఆ దేశ ఆటగాళ్లు ఇదే విషయాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

# జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి




రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం.ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.




# హాంకాంగ్ సిక్సస్ కోసం భారత జట్టు కెప్టెన్‌గా కార్తీక్


భారత మాజీ క్రికెటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెంటర్ దినేష్ కార్తీక్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతను మరోసారి టీమిండియా మాజీ స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి మైదానంలో కనిపించనున్నాడు. నవంబర్ 7 నుంచి 9 వరకు జరిగే హాంకాంగ్ సిక్సస్ 2025 కోసం కార్తీక్ భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కార్తీక్ మార్గదర్శకత్వంలో, బెంగళూరు గత సీజన్‌లో మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. అతను తన అంతర్జాతీయ అనుభవం, కెప్టెన్సీ నైపుణ్యాలు, తుఫాన్ బ్యాటింగ్‌తో జట్టు పనిని సులభతరం చేయగలడు. కెప్టెన్‌గా నియమితులైన తర్వాత, కార్తీక్ మాట్లాడుతూ, “ఇంత గొప్ప చరిత్ర, ప్రపంచ గుర్తింపు కలిగిన టోర్నమెంట్ అయిన హాంకాంగ్ సిక్సస్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహించడం గౌరవంగా ఉంది. ఇంత అద్భుతమైన రికార్డులు కలిగిన ఆటగాళ్ల బృందానికి నాయకత్వం వహించాలని నేను ఎదురు చూస్తున్నాను” అని తెలిపాడు. కార్తీక్ 2004లో భారత జట్టులోకి అరంగేట్రం చేసి 2022లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. టీమిండియా తరపున 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ20లు ఆడిన ఈ అనుభవజ్ఞుడిని తిరిగి మైదానంలోకి చూడటం అభిమానులు ఆనందంగా ఉంటుంది. అతను 257 ఐపీఎల్ మ్యాచ్‌లలో కూడా ఆడాడు. 3,577 పరుగులు చేశాడు. కార్తీక్‌కు ఐపీఎల్‌లో అనేక జట్లకు ఆడిన అనుభవం ఉంది. అతను ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు.టోర్నమెంట్‌కు కార్తీక్ అందించిన సహకారం గురించి క్రికెట్ హాంకాంగ్ చైర్మన్ బుర్జీ ష్రాఫ్ వ్యాఖ్యానిస్తూ, “హాంకాంగ్ సిక్సర్స్ 2025 కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా దినేష్ కార్తీక్‌ను స్వాగతిస్తున్నందుకు మేం చాలా సంతోషంగా ఉన్నాం. అతని నాయకత్వం, అనుభవం పోటీకి అపారమైన విలువను జోడిస్తాయి. అతని ఉనికి ఈ అద్భుతమైన క్రికెట్ పండుగను చూడటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఆకర్షిస్తుందని మేం విశ్వసిస్తున్నాం” అని

# నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

**• తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం**




ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉండకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.బంగ్లాదేశ్‌పై భారత్ తుది జట్టు (అంచనా)అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.




## అభిషేక్- గిల్ పై యోగరాజ్ సింగ్

# ప్రశంసల వర్షం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్ అనంతరం మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ వారిద్దరి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించారు.అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను చూస్తుంటే వారికి 250 పరుగుల లక్ష్యం ఇచ్చినా దాన్ని ఛేదించగలరని యోగరాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే దీని కోసం వారు కనీసం 15 ఓవర్ల వరకు క్రీజులో నిలబడాలని ఆయన సూచించారు. “అభిషేక్ 12-15 ఓవర్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను. జట్టు చాలా వరకు వీరిద్దరిపైనే ఆధారపడుతోంది.” అని యోగరాజ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ కలిసి 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అందులో అభిషేక్ శర్మ 74 పరుగులు, శుభ్‌మన్ గిల్ 47 పరుగులు చేశారు.అదే సమయంలో శుభ్‌మన్ గిల్ తన తప్పుల నుంచి నేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ సలహా ఇచ్చారు. “శుభ్‌మన్ గిల్ ఒకే రకమైన బంతికి రెండుసార్లు బౌల్డ్ అయ్యాడు. అతడు ఈ విషయంలో మెరుగుపడాలి. మీరు ఎంత గొప్ప ఆటగాడు అయినా సరే, ఆట కంటే గొప్పవారు కాదు. ఆటగాళు ఎప్పుడూ విద్యార్థిలా ఉండాలి” అని ఆయన సూచించారు.యువరాజ్ సింగ్ తండ్రి అయిన యోగరాజ్, అభిషేక్ శర్మ గురించి ఒక గొప్ప జోస్యం చెప్పారు. “అభిషేక్ శర్మ 20 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే, అతడు కచ్చితంగా 200 పరుగులు సాధించగలడు” అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు యువ ఆటగాళ్లను తయారు చేయాలని యోగరాజ్ సింగ్ సూచించారు. “కపిల్ దేవ్ నా చిన్ననాటి స్నేహితుడు. అతడు గొప్ప క్రికెటర్. అతడికి క్రికెట్ గురించి చాలా తెలుసు. అతడి లాంటి దిగ్గజాలు కనీసం ఒకరిద్దరు ఆటగాళ్లను తయారు చేయాలి” అని యోగరాజ్ సింగ్ అన్నారు.


# అనసవరంగా కవ్వించారు..

**• బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు**

**• పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా**

టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హరీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్తానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తు చేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమై నా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్ కు సూచించాడు. ఒటములను కప్పిపుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతో ందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక తాజా మ్యాచ్ లో ఫఖార్ జమాన్ క్యాచ్ ఔట్ పై రాద్ధాంతం చేస్తోందని, వికెట్ కీపర్ సంజూ శాంసన్ పట్టిన క్యాచ్ క్లీన్ గా ఉందని ప్రశంసించాడు. ఓటమిపై దృష్టి మళ్లించేందుకే పాక్ ఇలా చేస్తోందని విమర్శించాడు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లు క్లూ లెస్ గా కనిపించారని, భారత బ్యాటింగ్ ముందు తేలిపో యారని పేర్కొన్నాడు. ఇక సూపర్ -4కి నాలుగు జట్లు అర్హత సాధించాగా.. తమ తొలి మ్యాచ్ ల్లో పాక్ పై ఇండియా, శ్రీలంకపై బంగ్లాదేశ్ గెలుపొందాయి. బుధవా రం లంకతో పాక్, బంగ్లాతో ఇండియా తలపడనున్నాయి.





# బాలీవుడ్‌లో బంపరాఫర్ కొట్టేసిన ఓజి యాక్టర్?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వస్తున్న ఓజి సినిమాపై ఎంత హైప్ క్రియేట్ అయిందో చూస్తూనే ఉన్నాం. ఈ హైప్ వల్ల అందులో నటించిన ప్రతీ ఒక్కరూ చాలా ఫేమస్ అయిపోతున్నారు. అందులో భాగంగానే కోలీవుడ్ యాక్టర్ అర్జున్ దాస్ కూడా ఓజి సినిమాతో బాగా పాపులర్ అయ్యారు. ఓజి కంటే ముందు నుంచే అర్జున్ దాస్ గొప్ప నటుడు, ఆయనకు మంచి గుర్తింపు కూడా ఉంది.

ఖైదీ, మాస్టర్ మరియు పలు ఇతర సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ దాస్, ఇప్పుడు ఓజి లో ఓ కీలకపాత్ర చేస్తున్నారు. ఓజి ట్రైలర్ రిలీజైన దగ్గర నుంచి సినిమాలో అర్జున్ దాస్ క్యారెక్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. ఓజి ట్రైలర్ తోనే అర్జున్ దాస్ విపరీతమైన క్రేజ్, ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడాయనకు ఓ బాలీవుడ్ ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది.

అర్జున్ దాస్ కు బాలీవుడ్ ఆఫర్ రావడం నిజమే అయితే, ఆ సినిమానే ఈ టాలెంటెడ్ నటుడు చేసే మొదటి బాలీవుడ్ మూవీ కానుంది. బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం ప్రకారం ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రాబోతున్న డాన్3లో అర్జున్ దాస్ విలన్ గా నటించనున్నారని తెలుస్తోంది. డాన్3 కోసం ఫర్హాన్ ఇప్పటికే అర్జున్ దాస్ తో డిస్కషన్స్ కూడా మొదలుపెట్టారని, చిత్ర హీరో కూడా అర్జున్ ను సినిమాలోకి తీసుకోవడంపై ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారని అంటున్నారు.

డాన్3 లో ఫర్హాన్ అక్తర్ ఎక్కువ షేడ్స్ ఉన్న ఓ పాత్రను డిజైన్ చేయగా, దానికి అర్జున్ అయితే సరైన న్యాయం చేస్తారని అందరూ భావిస్తున్నారట. డాన్3లో రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తుండటంతో, విలన్ గా అర్జున్ దాస్ నటిస్తే మాత్రం వీరిద్దరి మధ్య వార్ నెక్స్ట్ లెవెల్ లో ఉండటం ఖాయం. అర్జున్ దాస్ ఇప్పటివరకు ఎన్నో సినిమాలు చేసినప్పటికీ అతనికి ఓజి సినిమాతో వచ్చిన పాపులారిటీ, క్రేజ్ హాట్ టాపిక్ గా మారింది. అది కూడా కేవలం ట్రైలర్ తోనే ఈ రేంజ్ క్రేజ్ మాటలు కాదు మరి. మరి ఈ సినిమాతో వచ్చిన క్రేజ్ ను అర్జున్ ఏ విధంగా వాడుకుంటారో చూడాలి.

# ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా?




హీరోయిన్లకు అందమొక్కటే సక్సెస్ ను అందించదు. ఆ సక్సెస్ కోసం ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అందంతో పాటూ, తెలివి, నటన అన్నింటికంటే ముఖ్యమైనది సరైన కథలను ఎంపిక చేసుకోవడం. ఇవన్నీ సక్సెస్ కు మెయిన్ ఫార్ములాస్. ఈ ఫార్ములాస్ వల్లే ఎంతో మంది హీరోయిన్లు కెరీర్లో సూపర్ సక్సెస్ అవగా, మరికొందరు అందం, ప్రతిభ ఉండి కూడా వెనుకబడి పోతున్నారు. టాలెంట్ ఉన్నా సక్సెస్ రేట్ చాలా తక్కువ అందులో ప్రియాంక అరుళ్ మోహన్ ఒకరు. తన అందంతో ఎంతో మంది యూత్ ను ఎట్రాక్ట్ చేసి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఏర్పరచుకున్నారు ప్రియాంక. ఆన్ స్క్రీన్ మాత్రమే కాకుండా ఆమె ఆఫ్ లైన్ లో కూడా ప్రియాంక ఉండే విధానం, ప్రవర్తించే తీరు చాలా మందిని మెప్పించి, ఆమెకు ఎక్కువ మందిని దగ్గరకు చేసింది. అయితే ఎంత అందమున్నా, ఫ్యాన్స్ ఉన్నా ప్రియాంకకు సక్సెస్ రేట్ చాలా తక్కువనేది ఒప్పుకోవాల్సిన వాస్తవం. మొదటి భారీ సినిమా ఓజినీ.. అలాంటి ప్రియాంకకు ఇప్పుడు ఓ భారీ అవకాశం ఓజి రూపంలో దక్కింది. ఇప్పటివరకు టాలీవుడ్ లో మిడ్ రేంజ్ సినిమాల్లోనే నటించిన ప్రియాంకకు ఓజి సినిమానే మొదటి భారీ బడ్జెట్ సినిమా. అందులోనూ ఆమె పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన జోడీగా నటించడమంటే ప్రియాంకకు అది గోల్డెన్ ఛాన్సే. ఓజిలో ఓజాస్ గంభీర భార్య కన్మణి పాత్రలో ప్రియాంక కనిపించనున్నారు. ఓజిలో కథను మలుపు తిప్పే పాత్రలో సినిమాలో ఆమె క్యారెక్టర్ నిడివి మరీ ఎక్కువగా ఉండకపోయినా సినిమాలో తన క్యారెక్టర్ చాలా కీలకమని ప్రియాంక మొదటి నుంచే చెప్పుకుంటూ వస్తున్నారు. పైగా ట్రైలర్ చూశాక ఆ విషయం నిజమని కూడా అర్థమైంది. సినిమాకు ఎంతో కీలకమైన ఫ్యామిలీ డ్రామాలో ప్రియాంక క్యారెక్టర్ కీలకంగా ఉంటుందని, తన క్యారెక్టరే సినిమాను మలుపు తిప్పుతుందని ఇప్పటికే ప్రియాంక చెప్పారు. అందుకే ఓజి సినిమా తన కెరీర్ ను మలుపు తిప్పే టర్నింగ్ పాయింట్ అవుతుందని ప్రియాంక ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఓజి సినిమా హిట్టై తన క్యారెక్టర్ కు మంచి మార్కులు పడితే మాత్రం ప్రియాంకకు మరిన్ని స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సులు దక్కే అవకాశముంది.



# సోషల్ మీడియా షేక్ చేస్తున్నరుక్మిణి..!

రుక్మిణి వసంత్ ప్రెజంట్ యూత్ ఆడియన్స్ కి ఒక క్రష్ గా మారింది. కన్నడలో సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ అందరికీ దగ్గరైంది. ఇప్పటికే తమిళ్ లో వరుస క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్న అమ్మడు మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కాంతారా ప్రీక్వెల్ లో ఛాన్స్ అందుకుంది. కాంతారా సినిమాకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే.. ఆ క్రేజ్ ని మరింత పెంచేలా రుక్మిణి తోడవుతుంది. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో నటిస్తుంది. మహారాణి గెటప్ లో రుక్మిణి పోస్టర్ రిలీజ్ తోనే సూపర్ అనేశారు. యూత్ ఆడియన్స్ లో క్రేజ్.. ఇక కాంతారా ప్రీక్వెల్ ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ కాగా అందులో రుక్మిణి సీన్స్ అయితే వేరే లెవెల్ అనేలా ఉన్నాయి. రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో వారెవా అనిపించేసింది. అసలే యూత్ ఆడియన్స్ లో ఆమె క్రేజ్ ఒక రేంజ్ లో ఉండగా కాంతారా ట్రైలర్ లోనే రుక్మిణి వసంత్ సీన్స్ ఇంప్రెస్ చేశాయి. కాంతారా లో ఆమెను తీసుకోవడానికి రీజనే ఆమెకు ఉన్న ఈ పాపులారిటీ వర్క్ అవుట్ అవుతుందని. జస్ట్ ట్రైలర్ రిలీజ్ అయ్యింది అంతే అందులో ఆమె షాట్స్ ని ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఏ హీరోయిన్ కి రాని క్రేజ్ రుక్మిణి వసంత్ కి వచ్చింది. ఆమె క్యూట్ లుక్స్ ఇప్పటికే ఎంతోమంది హృదయాలను కొల్లగొడుతుంటే కాంతారా లో యువరాణి పాత్రలో ఆమె క్రేజీగా అనిపిస్తుంది. కాంతారా ప్రీక్వెల్ లో మెయిన్ హైలెట్స్ చాలా ఉన్నా కూడా వాటిలో రుక్మిణి వసంత్ కూడా ఒకటిగా మారేలా ఉన్నాయి. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వన్ ఆఫ్ ది ఎట్రాక్టింగ్ పాయింట్ గా మారింది. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీ.. తెలుగులో కూడా రుక్మిణికి సూపర్ క్రేజ్ ఏర్పడింది. అందుకే అమ్మడిని ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీకి ఓకే చేశారు. ఆల్రెడీ కోలీవుడ్ లో అమ్మడు విజయ్ సేతుపతి, కార్తికేయతో నటించింది. అక్కడ కూడా స్టార్ లీగ్ లోకి వెళ్లింది రుక్మిణి. తప్పకుండా రుక్మిణి వసంత్ సౌత్ నెంబర్ 1 హీరోయిన్ గా సత్తా చాటే ఛాన్స్ ఉంది. కాంతారా ప్రీక్వెల్ క్లిక్ అయితే రుక్మిణి రేసులో మరింత దూసుకెళ్లే ఛాన్స్ ఉంటుంది. కన్నడ భామలకు టాలీవుడ్ లక్కీ అని తెలిసిందే. సో రష్మిక తర్వాత రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ లేపే రేంజ్ లో ఛాన్స్ లు అందుకునేలా ఉంది.

# ఫ్యాన్స్‌కి ‘మిరాయ్’ కానుక..

## థియేటర్‌లో ఇక సందడే సందడి



తేజాసజ్జా, మంచు మనోజ్‌లు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘మిరాయ్’ యాక్షన్, సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సెప్టెంబర్ 5వ తేదీన విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ‘వైబ్ ఉంది బేబి’ అంటూ సాగే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ పాట కొంత యవతను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే థియేటర్‌కి వెళ్లిన జనాలకు మాత్రం నిరాశే మిగిలింది. ఈ పాట లేకుండానే సినిమాను ప్రదర్శించారు. ఆసక్తికరంగా సాగే కథ, కథనాలకు ఈ పాట అడ్డు పడుతోందని తీసేసినట్లు దర్శకుడు కార్తీక్ తెలిపారు. అయితే పాట ఉంటే బాగుండేది అని ప్రేక్షకుల నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చింది. దీంతో పాటను మళ్లీ చిత్రంతో జత చేస్తున్నారు. మంగళవారం నుంచి థియేటర్‌లో ‘వైబ్’ పాట సందడి మొదలువుతుంది. “చాట్‌బాస్టర్ వైబ్ సాంగ్‌ను నేటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ‘మిరాయ్’ ప్రదర్శితమవుతున్న అన్ని షోలలోనూ యాడ్ చేస్తున్నాం” అని చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది. ఈ పాటకు గౌర హరి సంగీతం అందించగా.. కృష్ణకాంత్ సాహిత్యం అందించారు.

# గుడ్‌న్యూస్ చెప్పిన బాలీవుడ్ కపుల్.. తల్లి కాబోతున్న కత్రినా..



ముంబై: బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫోటోని అభిమానులతో పంచుకున్నారు. “ఆనందం, కృతజ్ఞతతో నిండిన హృదయాలతో మా జీవితంలోకి సరికొత్త, గొప్ప అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాము” అంటూ విక్కీ కౌశల్, కత్రినా కైఫ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ కొంత సమయంలోనే వైరల్‌గా మారింది. సినీ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.

# ప్రేక్షకులను బాగా నవ్వించే సినిమా’మిత్ర మండలి’




బన్నీ వాస్ నిర్మాణ సంస్థ బీవీ వర్క్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్, వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో వస్తున్న ’మిత్ర మండలి’ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం., విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహారా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ తదితరులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ‘మిత్ర మండలి’ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. టీజర్, కత్తందుకో జానకి, స్వేచ్ఛా స్టాండు పాటలకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత.. ‘మిత్ర మండలి’ చిత్ర బృందం మూడో గీతం ’జంబర్ గింబర్ లాలా’ను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన ఈవెంట్‌లో ఈ పాటను ఆవిష్కరించింది. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం చిత్ర బృందంతో